అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ప్రజాశక్తి - గోపాలపురం

రానున్న ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు, నగలు, ఇతర వస్తువులను అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వీటికి అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట ఏర్పాటు చేస్తున్నామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఎస్‌పి ఆదేశాల మేరకు మండలంలోని జగన్నాథపురం వద్ద, ఏలూరు జిల్లా కొయ్యలగూడెం, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలాల సరిహద్దు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు కేశామన్నారు. వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ శోభనాద్రి, సిబ్బంది రాజు, శివరంజన్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో సర్కారు బడి

- పెచ్చులూడుతున్న శ్లాబు
- భయాందోళనలో గోపవరం ఎంపిపి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - గోపాలపురం

విద్యతోనే దేశాభివద్ధి సాధ్యం, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తాం, నాడు-నేడుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం... అంటూ ముఖ్యమంత్రి నుంచి కింది స్థాయి నాయకుడు, అధికారుల వరకూ ప్రతిరోజూ ఇస్తున్న ప్రకటనలు ఇవి. ప్రజాప్రతినిధులు, అధికారుల ఊకదంపుడు ఉపన్యాసాలకు క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతనే ఉండట్లేదు. కనీస వసతులు లేక, ఎప్పుడు కూలుతాయే తెలియని భవనాల్లో ప్రాణలను అరిచేతిలో పట్టుకుని విద్యనభ్యసిస్తున్నారు గోపవరం మండల ప్రజాపరిషత్ విద్యార్థులు.

మండలంలోని గోపవరం మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు 120 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఎనిమిది తరగతుల నిర్వహణకు ఎనిమిది తరగతి గదులు కావాల్సి ఉంది.అదనంగా ఉపాధ్యాయులకు స్టాఫ్ రూమ్‌తో పాటు ల్యాబ్‌కు మరొక గది మొత్తం ఇక్కడ 10 గదులు అవసరం. కాని ప్రస్తుతం ఈ పాఠశాలలో ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి. అందులోనూ రెండు తరగతి గదుల భవనాలను నిర్మించి 27 ఏళ్ల పైబడ్డాయి. దీంతో ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇప్పటికే శ్లాబ్ పెచ్చులూడి కింద పడుతోంది. శ్లాబ్‌కు ఉపయోగించిన ఇనుప ఊచలు పూర్తిగా తుప్పుబట్టి బలహీనంగా మారాయి. దీంతో శ్లాబు ఎప్పుడు పడిపోతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నగదులు చాలకపోవడంతో వరండాలోనే విద్యార్థులను కూర్చోబెట్టి తరగతులను నిర్వహిస్తున్నారు. వర్షాకాలం వస్తే తరగతుల నిర్వహణ మరింత కష్టంగా ఉంటోంది. శ్లాబ్ నుంచి నీరుకారడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వరండాలో వర్షపు జల్లు రావడంతో అక్కడ కూడా క్లాసులను నిర్వహించడం కష్టంగా మారుతోంది. ఇన్ని సమస్యలున్నప్పటికీ నాడు-నేడు మొదటి, రెండో విడతల్లోనూ ఈ పాఠశాలకు చోటు దక్కలేదు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగేళ్లు అయినా పూర్తికాని వంటశాల

వరండాలోనే పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

శిథిలమైన గదులపై తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరుగుదొడ్ల కొరత

భవనాలతో పాటు మరుగుదొడ్ల కొరత విద్యార్థులను వేధిస్తోంది. తగినన్ని టాయిలెట్స్ లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని వారు తెలిపారు. మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని, వీటినే ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినిలు సైతం ఉపయోగించుకోవాల్సి వస్తుందని తెలిపారు. మరుగుదొడ్ల నిర్వహణ, రన్నింగ్ వాటర్ కూడా సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు చెబుతున్నారు.

తాగునీటి సమస్య

విద్యార్థులకు పాఠశాలలో మంచినీటి వసతి కూడా లేదు. ఆర్ఓ ప్లాంటు కాదుగదా కనీసం బోరు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి నుంచి బాటిళ్లలో తాగునీటిని తెచ్చుకుంటున్నా సాయంత్రం వరకూ అవి సరిపోక దాహంతో అలమటిస్తున్నారు. ఇంటి నుంచి తెచ్చుకోని వారు సాయంత్రం వరకూ దాహార్తితోనే అలమటిస్తున్నారు. స్కూల్ ఆయా బయట నుంచి తెచ్చిన నీటితోనే దాహార్తిని తీర్చుకుంటున్నామని విద్యార్థులు తెలిపారు.

పాఠశాలలో మౌలిక వసతుల కొరత:

పాఠశాలలో ఫ్లోరింగ్ గుంతమయంగా మారింది. పాఠశాల ఆవరణ సైతం ఇదే పరిస్థితి. గుంతల్లో విద్యార్థులు పడి గాయపడుతున్నారు. కనీసం ఆటలాడుకునేందుకు స్థలం లేదని, ఆట సామగ్రి కూడా లేదని విద్యార్థులు చెబుతున్నారు. పాఠశాల గదుల్లో తగినన్ని లైట్లు, ఫ్యాన్లు కూడా లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని వారు తెలిపారు.

ఉపాధ్యాయుల కొరత

పాఠశాలలో 120 మంది విద్యార్థులకు, ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ఐదుగురు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. ఇప్పటికీ పాఠశాలలో తెలుగు, హిందీ టీచర్స్ లేరు. దీంతో ఈ సిలబస్ సరిగా ముందుకు సాగట్లేదు. మిగిలిన టీచర్లే వీటినీ బోధిస్తున్నారు. ఫలితంగా ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుంది. విద్యార్థులపై సరైన పర్యవేక్షణ చేయలేపోతున్నారు. దీంతో సర్పంచ్ యండపల్లి శేఖర్‌బాబు విద్యార్థుల భవిష్యత్తు దష్టిలో ఉంచుకొని విద్యావాలంటీర్లను ఏర్పాటు చేశారు. ఠాగూర్ లేబొరేటరీస్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి నెలకు రూ.5వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తూ ఆరుగురు వాలంటీర్లను నియమించారు. 2022 నుంచి వారితోనే నెట్టుకొస్తున్నారు.

అసంపూర్తిగా వంటశాల

వంటశాల నిర్మాణం చేపట్టి నాలుగు సంవత్సరాలు అయ్యింది. నేటికీ పనులు పూర్తి కాలేదు. అసంపూర్తిగా వదిలేశారు. పాడుబడిన వంటశాలలోనే కార్మికులు విద్యార్థులకు భోజనం తయారు చేస్తున్నారు. వంటశాల పూర్తికాకపోవడంతో వంటకు నానా కష్టాలు పడుతున్నామని, వర్షం వచ్చిన సమయంలో మరింత ఇబ్బందులుపడుతున్నామని మిడ్డేమీల్స్ కార్మికులు తెలిపారు.

పెచ్చులూడుతున్న శ్లాబ్, తుప్పపట్టిన ఊచలతో దర్శనమిస్తున్న శ్లాబ్

ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లాం...



పాఠశాల సమస్యలను పలుమార్లు ఎంఎల్ఎ, అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. 'నాడు-నేడు' నిధులు కేటాయించాలని కోరాని స్పందించలేదు. గ్రామానికి ఈ పాఠశాల తప్ప మరో దిక్కులేదు. ఇంకో పాఠశాలకు వెళ్లాలంటే ఏడు కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారులు స్పందించాలి. మౌలిక వసతులు కూడా లేకపోవడంతో విద్యార్థుల సంఖ్యకూడా తగ్గుతోంది. శిథిల భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మించాలి.

- యండపల్లి శేఖర్‌బాబు, సర్పంచ్

సమస్య మా దృష్టికి వచ్చింది...



గోపవరం మండల పరిషత్ పాఠశాల సమస్యలు మా దృష్టికి వచ్చాయి. పాఠశాలలో రెండు భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. విద్యార్థులకు నాలుగు గదుల అవసరం ఉంది. మొదటి, రెండవ దశ నాడు-నేడులో ఈ పాఠశాలకు నిధులు విడుదల కాలేదు. మూడో లిస్టులో విడుదలయ్యే అవకాశం ఉంది.

- జి.శ్రీనివాసారావు, ఎంఇఒ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ఎన్నికల నిర్వహణలో అలక్ష్యం తగదు

సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల పనులకు సంబంధించి అలక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జెసి ఎన్.తేజ్ భరత్, డిఆర్ఓ జి.నరసింహులుతో కలిసి కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇఆర్ఓ బూత్ స్థాయి అధికారులను పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. ప్రతి బిఎల్ఓ తన పరిధిలోని ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సరిచూసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేసిన నలుగురు బిఎల్ఓలను ఇప్పటికే సస్పెండ్ చేశామన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఆమె స్పష్టం చేశారు. తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఓటరు జాబితా విషయంలో మరింత జాగ్రత్త వహించాలన్నారు. తొలగింపునకు వచ్చిన దరఖాస్తులు తరచుగా పరిశీలన చేయాల్సి ఉంటుందన్నారు. వివిధ మాధ్యమాలు, రాజకీయ పార్టీల ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలన్నారు. బల్క్‌గా దరఖాస్తులను స్వీకరించరాదన్నారు.

పోలింగ్ కేంద్రాలన్నింటినీ రిటర్నింగ్ అధికారి తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. అక్కడ పోలింగ్ కేంద్రాల వాస్తవ పరిస్థితిని ముందస్తుగా నిర్ధారణ చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని కోరారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 7 అంశాలతో కూడిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి రూట్‌కు సెక్టోరల్ ఆఫీసర్‌ను నియమించామన్నారు. ఆర్ఓలు ముందస్తుగా సెక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించి రూట్ మ్యాప్ ప్రకారం వారు పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓల పేరు, ఫోన్ వివరాలూ ఆయా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే స్కూల్స్ బయట ప్రదర్శించాలన్నారు.

స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నియోజక వర్గం రిటర్నింగ్ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. అదే కేంద్రాల వద్ద కమిషనింగ్ పని కూడా చేపట్టాల్సి ఉంటుందని, అందుకు అనుగుణంగా అదనపు రూమ్‌లు ఉండాలని సూచించారు. హోమ్ ఓటింగ్ అంశం చాలా కీలకమన్నారు. 80 ప్లస్, వికలాంగులు, కోవిడ్ పాజిటివ్ ఓటర్ల ద్వారా 12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ వారీగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫార్మ్స్ భద్రపరిచడం కోసం ప్రత్యేక గదిని కేటాయించాలాన్నరు. ఈ సమావేశంలో కెఆర్ఆర్‌సిఎస్ డిసి కృష్ణనాయక్, ట్రైనీ ఆర్‌డిఓ ఎం.భానుప్రకాష్, అన్ని శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-కడియం

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకారం అందించాలని కడియం సిఐ బి.తులసీధర్ కోరారు . కడియం మండలంలో 78 పోలింగ్ కేంద్రాలను ఆయన మంగళవారం పరిశీలించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో మండలంలోని 46 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అప్పటి అధికారులు గుర్తించారన్నారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఏ గ్రామంలోనూ లేదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చే వాహనాలకు సౌకర్యవంతమైన రోడ్లు ఉండేటట్లు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో గుర్తించిన సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యంతో శాంతి కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల విధులకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులతో స్నేహంగా మెలగాలని హితవు పలికారు.

గోపాలపురం తహశీల్దార్‌గా వనజాక్షి

ప్రజాశక్తి - గోపాలపురం



గోపాలపురం తహశీల్దార్‌గా డి.వనజాక్షి భాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో కృష్ణా జిల్లా ఉంగుటూరులో పని చేశారు. ఈ సందర్భంగా ఆమెకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ బి.రవీంద్రనాథ్ బదిలీపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరానికి బదిలీ అయ్యారు.

సర్పంచుల నిర్బంధం పిరికిపంద చర్య

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సర్పంచుల సమస్యలను పరిష్కరించకపోవడంతో పాటు, వారికి సమాధానం చెప్పలేక గహ నిర్బంధాలకు గురిచేయడం సర్కారు పరికిపంద చర్య అని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర సర్పంచుల సంఘం మంగళవారం చలో అసెంబ్లీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా సర్పంచ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తాడిపర్రు సర్పంచ్ నరేంద్రబాబు స్వగహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్వరాజ్యం తన ధ్యేయమని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన మాటలను నేడు తుంగలో తొక్కారన్నారు. ప్రజా ప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి జగన్ పాలన కరోనా మచ్చ లాంటిదన్నారు. సర్పంచుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఉండ్రాజవరం మండలం సర్పంచ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు, కె.సావరం సర్పంచ్ ఎన్.రామకృష్ణ మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు సంక్రమించిన అధికారాలను కాలదన్నేలా సచివాలయ సిబ్బందిని నియమి ంచడం ప్రభుత్వ దుర్బుద్ధిని బహిర్గత పరుస్తుందన్నారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు.

హౌస్ అరెస్టులో ఉన్న సర్పంచులు

2వ రోజుకు పెన్షనర్ల దీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని మోరంపూడి వద్ద ఉన్న ఇపిఎఫ్ కార్యాలయం వద్ద ఇపిఎఫ్ఓ 95 పెన్షనర్స్ చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి రెండోరోజుకు చేరాయి. ఈ నిరసన దీక్షలను ఉద్దేశించి అసోసియేషన్ నాయకులు సిహెచ్.మోహనరావు, సోమేశ్వరావు మాట్లాడారు. ధరలు పెరుగుతున్నా నేటికీ పింఛను పెంచకపోవడం దారుణమన్నారు. కనీస పింఛను రూ.9వేలు ఇవ్వాలని, భార్య, భర్తలకి వైద్య సదుపాయం కల్పించాలని, డిఎ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ సిటీజన్స్‌కు రైల్వే ప్రయాణంలో రాయితీ కల్పించాలన్నారు. హయర్ పెన్షన్ అమలు చేయాలన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా తమ సమస్యలు పరిస్కారం కోసం దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నేటి దీక్షలో హార్లిక్స్ ఫ్యాక్టరీ కార్మికులు మాదిరెడ్డి సత్యనారాయణ, ఎన్.వెంకటరావు, ఎన్.సత్యనారాయణ, పి.గంగ, పేపర్ మిల్లు నుంచి శంకరరావు, జిసిసి నుంచి ఎన్.వీరయ్య, ధర్మారావు, పండు దొర పాల్గొన్నారు. ఈ దీక్షలకు సిఐటియు జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాన్‌బాబు, జివి.నాగేశ్వరరావు, ఎన్‌వి.ఆనంద్, ఎన్.రామారావు, రామకృష్ణారెడ్డి, సుబ్బారావు, బాల రామరాజు, టిఎస్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు నిరసన దీక్షలో కూర్చొన్న పెన్షనర్లు

464 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం, కడియపు సావరంలో సచివాలయం-1 పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 464 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఎన్.నాగసాయిమౌర్య ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వమించారు. 61 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ముగ్గురిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశారు. ఈ శిబిరాన్ని డిసిహెచ్‌ఎస్ ఎం.సనత్‌కుమారి సందర్శించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాప్రసూతి నిపుణులు, 2024 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ వైద్యురాలిగా ఎంపికై కలెక్టర్ ద్వారా ప్రసంసాపత్రాన్ని అందుకున్న డాక్టర్ ఎల్ మోహనవంశీకి కడియం పిహెచ్‌సి వైద్య సిబ్బంది చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎ.వాసవిలక్ష్మి, ఆప్తమాలజిస్ట్ జి.సునీత, ఎంపిటిసి సభ్యులు సాపిరెడ్డి వీరదుర్గ, పంచాయతీ కార్యదర్శి విజయరాజు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నల్లజర్ల

యుటిఎఫ్ రాష్ట్ర పిలుపుమేరకు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరుతూ స్థానిక హై స్కూల్లో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను ఉపాధ్యాయులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్‌ఎస్ఎస్.మనోహర్‌కుమార్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఎవరైతే ఒపిఎస్‌కు మద్దతు ప్రకటిస్తారో వారికే ఓట్లు వేస్తామన్నారు. సిపిఎస్ అంశం జాతీయ అంశంగా రానున్న ఎన్నికల్లో నిర్ణయాత్మకమవుతుందని తెలిపారు. మిగతా రాష్ట్రాలు సిపిఎస్‌ను వదిలి ఒపిఎస్ వైపు పయనిస్తున్నాయని తెలిపారు. రాజకీయ పార్టీలన్నీ ఒపిఎస్‌పై తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి బి.కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన ఎంఇఒలు

ప్రజాశక్తి-కడియం

కడియం మండల నూతన తహశీల్దార్‌గా భాద్యతలు చేపట్టిన బి.రమాదేవిని, ఎంఇఒలు వి.లజపతిరాయ్, వై.నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు కె.జయరాజు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఎంపికైన అన్ని పాఠశాలలను తనిఖీ చేస్తామన్నారు. ఎంఇఒలు మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ఎన్నికలకు సంబంధించిన పనులు పూర్తి చేశామన్నారు

రాజానగరం సిపిఐఎంఎల్ అభ్యర్థిగా పలివెల

ప్రజాశక్తి - సీతానగరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐఎంఎల్ తరుపున రాజానగరం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా సెక్రటరీ పలివెల వీరబాబు తెలిపారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. 2024 ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున తూర్పుగోదావరి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, కాకినాడ జిల్లాల నుంచి అభ్యర్థులు పోటీలో ఉంటారన్నారు. రాజానగరం నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తున్నట్టు తెలిపారు. మిగిలిన నియోజకవర్గాల అభ్యర్థుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

కార్టూ'నిజం'



మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

మహనీయుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ అన్నారు. మండల మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కొవ్వూరుపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై హెచ్‌ఎం డి.శేషారత్నం అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. దీనికి సత్యనారాయణ హాజరై మాట్లాడారు. అబ్దుల్ కలాం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల ఆదర్శాలను, విజయాలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా మానవత కన్వీనర్, తణుకు ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ బోయపాటి రామలక్ష్మి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, నైతిక విలువలు గురించి అవగాహన కల్పించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, షీల్డ్, సర్టిఫికెట్స్, స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ బుక్స్, విజయీభవ కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రతినిధులు జొన్నలగడ్డ రాంబాబు, గెడ జోగేంద్ర ప్రసాద్, సిఆర్‌పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ముఖ్యఅతిథులు, ఉపాధ్యాయులు

వీరరాఘవరెడ్డి దంపతులను సత్కరిస్తున్న సిబ్బంది

వీరరాఘవరెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం పంచాయతీ కార్యదర్శి వింత వీరరాఘవరెడ్డి సేవలు మరువలేనివి ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, పలువురు సర్పంచులు అన్నారు. ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో గోపాలపురం పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి ఉద్యోగ విరమణ సభను నిర్వహించారు. రాఘవరెడ్డి ఆయన సతీమణి వరలక్ష్మిలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్యనారాయణ, పలువురు సర్పంచులు మాట్లాడారు. 22 ఏళ్ల పాటు ఎంతో అంకితభావంతం వీరరాఘవరెడ్డి సేవలు అందించారన్నారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ రాఘవ రెడ్డి విధి నిర్వహణలో ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారన్నారు. అనంతరం రాఘవరెడ్డి మాట్లాడారు. 2002లో తాను పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టానన్నారు. సుదీర్ఘ కాలం పాటు తనకు సహకరించిన సిబ్బందికి, తోటి కార్యదర్శులకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపకురాలు వైష్ణవికి డాక్టరేట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైష్ణవికి డాక్టరేట్‌ను అందిస్తున్న ప్రిన్సిపల్ రామచంద్ర

ప్రభుత్వ అటానమస్ కళాశాలకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కె.వైష్ణవి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర తెలిపారు. రసాయన శాస్త్రంలో 'ఫోటో కటాలిటిక్ స్టడీస్ ఆఫ్ లిథియం బేస్డ్ ఆక్సైడ్ అండ్ సిల్వర్ వెనడియం ఫాస్ఫేట్' అనే అంశంపై ఆచార్య ఎం.విఠల్ పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేశారన్నారు. ఆమె సమర్పించిన పరిశోధనా వ్యాసానికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అందించిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల పరిశుభ పరిశోధన విభాగం సమన్వయకర్త లెఫ్టినెంట్ డాక్టర్ యూసుఫ్ భాషాషేక్ , డాక్టర్ ఎ.అన్నపూర్ణ, డాక్టర్ సిహెచ్.సంజీవ్ కుమార్, రసాయన శాస్త్ర విభాగాధిపతి శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కోమల లక్ష్మి, బాబ్జి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

వివాదంలో సామూహిక మరుగుదొడ్డి స్థలం

ఆక్రమణలకు పాల్పడుతున్నారని స్థానికుల ఆగ్రహం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లి పంచాయతీ దివాణం తోటలోని సామూహిక మరుగుదొడ్డి స్థలం వివాదం కొనసాగుతోంది. కొన్నేళ్ల నుంచి ఖాళీగా ఉన్న స్థలం ఎవరిది అనే అంశంపై వివాదాలు చోటు చేసుకున్నాయి. కాట్రావులపల్లి బంగ్లాతోటలో సామూహిక మరుగుదొడ్డి ఉండేది. 2008లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో దీన్ని తొలగించారు. అప్పటి నుంచి ఆ స్థలం ఖాళీగా ఉంది. దీంతో ఆ కాలనీ వాసులు శుభకార్యలకు ఈ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఈ స్థలం చుట్టూ గ్రామానికి చెందిన ఎ.వీరబాబు ఇటీవల ప్రహరీ నిర్మించాడు. దీంతో కాలనీ వాసులు అదే స్థలంలో దేవుని విగ్రహాలు పెట్టి భజనలు ప్రారంభించారు. అప్పటి నుంచి ఇరువురి మధ్య వివాదం నెలకొంది. 2008లో తమకు ప్రభుత్వం పట్టాలిచ్చిందని, ఆ స్థలంలో ప్రహరీ నిర్మించుకున్నామని చెబుతున్నారు. సామూహిక మరుగుదొడ్డి స్థలానికి ఎలా పట్టాలు ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి గణేష్‌బాబును వివరణ కోరగా ఆ స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారో లేదా అనేది పరిశీలించాల్సి ఉందన్నారు.

సామూహిక మరుగుదొడ్డి స్థలంలో నిర్మించిన గోడ

పంచాయతీకి తెలీకుండా పట్టాలా...

పంచాయితీలో ఈ స్థలానికి సంబంధించి ఎటువంటి తీర్మానం చేయలేదు. వారికి తెలియకుండా పట్టాలు ఎలా వచ్చాయి? దీన్ని కమ్యూనిటీ స్థలంగానే ఉంచాలి.

- తుమ్మా వీరవెంకటసత్యనారాయణ,కాట్రావులపల్లి

డబ్బులు వేసుకుని గోడ నిర్మించుకున్నాం

ఇక్కడ సినిమా హాలు ఉండేది. దీని వెనుక ఈ స్థలంలో మహిళలు బహిర్భూ మికి వెళ్లేవారు. పంచాయతీ వారూ కుడా ప్రహరీ నిర్మించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు రావడంతో దానిని తొలగించారు. ఇక్కడ తుప్పలు ఉండేవని వాటిని తొలగించి, అందరం డబ్బులు వేసుకుని ప్రహరీ నిర్మించుకున్నాం. గ్రామానికి చెందిన వీరబాబు స్థలాన్ని ఆక్రమించుకుని ప్రహరీ నిర్మిస్తే నిలుపుదల చేశాం.

- పిల్లా నాగలక్ష్మి, దివానపు వీధి, కాట్రావులపల్లి

పట్టాలు పరిశీలించాల్సి ఉంది

సా వ ం వా వి ా క
మరుగుదొడ్డి స్థల వివాదం తమ దృష్టికి వచ్చింది. అయితే ఈ స్థలానికి పట్టాలు ఉన్నాయా? లేవా అనేది రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- శ్రీదేవి, తహాశీల్దార్

నేరాలు ఘోరాలు

370 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరం జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న 370 కేజీల గంజాయి ను జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సిఐ లక్ష్మణరావు మంగళవారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఒరిస్సాలోని చిత్రకొండ గ్రామంలో మోటూ అనే వ్యక్తి 370 కేజీల గంజాయిని తీసుకొచ్చి గండేపల్లి మండలం మురారి గ్రామ పరిధిలోని పోలవరం కాలువ వద్ద దాచిపెట్టి హర్యానాకు చెందిన ఇబ్రహీం, జున్డ్ అనే ఇద్దరు వ్యక్తులకు అమ్మకం చేశాడు. వీరు ఆ గంజాయిని మహారాష్ట్రకు చెందిన కంటైనర్‌లోని సీక్రెట్ అరలో లోడు చేసి బయలుదేరారు. అయితే మార్గమధ్యలో రామవరం వద్ద గంజాయి తరలిస్తున్న వాహనం మరమ్మతుకు గురయ్యింది. దీంతో రామవరం వద్ద గల హర్యానా రాజస్థాన్ దాబా వద్ద ఆ వాహనికి మరమ్మతులు చేస్తుండగా ఆ వాహనంలో గంజాయి ఉన్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ నాగార్జునరాజు, సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడిలో గంజాయిని తరలిస్తున్న ఇబ్రహీం, జున్డ్‌లను అరెస్టు చేసి రూ.7.50 లక్షల విలువ చేసే 370 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. గంజాయితో ఉన్న కంటైనర్‌తోపాటు, మూడు సెల్‌ఫోన్లు, రూ.1500 నగదును స్వాధీనం చేసుకుని, నిందుతులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మోటును త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

వాహనదారునిపై గంజాయి బ్యాచ్ దాడి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బీచ్ రోడ్డులో గంజాయి బ్యాచ్‌కు చెందిన కొందరు యువకులు వాహనదారుడిపై దాడికి పాల్పడ్డారు. అతని వద్ద నగదును దోచుకున్నారు. బాధితుడు ప్రాణభయంతో వారి నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఉప్పాడకు చెందిన ఒక వ్యక్తి సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు తన సోదరుడిని తీసుకొచ్చేందుకు కాకినాడ బీచ్ రోడ్డు మీదుగా వెళ్తున్నాడు. అయితే ఎస్‌పిజిఎల్ దాటిన తరువాత మత్తులో ఉన్న కొందరు యువకులు ఆ వాహనదారుడిని అడ్డుకున్నారు. డబ్బులు డిమాండ్ చేశారు. ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించడంతో అతనిపై దాడికి పాల్పడి జేబులో ఉన్న నగదును లాక్కున్నారు. వారి నుంచి తప్పించుకుని వెళ్లే క్రమంలో రాళ్లతో దాడికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు ఊరిలోకి వచ్చి తన స్నేహితులకు చెప్పగా అందరూ కలిసి సంఘటనా ప్రాంతానికి వెళ్లారు. అయితే అప్పటికే దాడికి పాల్పడిన దుండగులు వెళ్లిపోయారు. దీంతో బాధితుడు కొత్తపల్లి స్టేషన్‌కు వచ్చి జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎస్ఐ స్వామినాయుడు మీడియాతో మాట్లాడుతూ జరిగిన సంఘటనపై కేసు నమోదు చేశామని, బీచ్ రోడ్‌లో పెట్రోలింగ్ చేస్తున్నామని, ఎవ్వరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బీచ్ రోడ్డులో నిఘాను పెంపుదల చేస్తామని, ప్రజలు అధైర్యపడవద్దని తెలిపారు.

'తోట'ను కలిసిన కృష్ణునిపాలెం గ్రామస్తులు

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహాన్ని కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి భర్త జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రౌతు జోగేశ్వరరావు మాట్లాడుతూ జగ్గంపేట ఎంఎల్‌ఎగా తోట నరసింహంను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరం అహర్నిశలు కష్టపడి పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ తనను కలిసేందుకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. తన అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గోపాలపురం ఎంపిడిఒగా రమేష్

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం ఎంపిడిఒగా కె.రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం చేపట్టారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా సీతానగరం నుంచి బదిలీపై గోపాలపురం వచ్చారు. 2019 ఎన్నికలకు గోపాలపురంలోనే పనిచేశానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి మండపేటకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని రకాల సేవలను ప్రజలకు సత్వరమే అందేలా చూస్తానన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

నులి పురుగుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

స్థానిక పిహెచ్‌సిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై మంగళవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉషాదేవి మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా రక్తహీనత వస్తుందన్నారు. ఆహారం తీసుకునే మందు చేతులను శుభ్రంగా కడుక్కోవలన్నారు. మడలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, ఆరోగ్య పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ , నాగమణి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిడదవోలు మున్సిపల్ కమిషనర్ కోన శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. రహదారులు, డ్రెయినేజీలు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు, పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు, అనంతరం డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తనిఖీలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం పిహెచ్‌సి పరిధిలోనిహెల్త్ అండ్ వెల్నెస్ హెచ్‌డబ్ల్యూసి-1లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించింది. పారా మెడికల్ ఆఫీసర్ డిపిఎంఒ డాక్టర్ సంధ్యరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గణాంక శాఖాధికారి జి.బాస్కర్, డిపిహెచ్‌ఎంఒ వసంతలక్ష్మి, డేటా మేనేజర్ రామకష్ణ, అర్జున్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. గర్భిణులకు అందిస్తున్న వైద్యసేవల రికార్డులు,పిల్లల టీకాల నమోదు రిజిస్టర్లు పరిశీలించారు. వైద్యాధికారి ఉషాదేవి, ఎం.సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్.కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు జి.శ్రీనివాస్, నాగమణి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి హోంమంత్రి నమశ్శివాయంను తన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యానాం సమస్యలను చర్చించినట్లు ఎంఎల్ఎ స్థానిక మీడియాకు తెలిపారు. ముఖ్యంగా ఒఎన్‌జిసి నుంచి మత్స్యకారులకు రావలసిన వేట నష్టపరిహారం సాధ్యమైనంత త్వరగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అలాగే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారిని నియమించాలని, విద్యా శాఖలో పనిచేస్తున్న పారా టీచర్స్, ఖాదీలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా అంశాల పట్ల హోంమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

హోం మంత్రితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

ఎఐపై పట్టు అవసరం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఎఐ)పై విద్యార్థులు పట్టు సాధించాలని సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు సూచించారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్- డీప్ ఫేక్ టెక్నాలజీ' అనే అంశం యర్నగూడెం హైస్కూల్ విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. సాంకేతిక రంగంలో కృత్రిమ మేథస్సు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం పలికిందన్నారు. విద్యార్థులు టెక్నాలజీ సహాయంతో నాణ్యమైన విద్యను అభ్యసించాలన్నారు. సాంఘిక మాధ్యమాలు చిందిస్తున్న అనైతిక ధోరణులకు దూరంగా ఉండాలన్నారు. విలువలకు, సంస్కారంతో కూడిన చదువులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. బట్టీ చదువులు ప్రతిభకు ప్రతిబంధకమన్నారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు లభించాలంటే 'ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్'పై పట్టు సాధించాలన్నారు. అనైతిక వెబ్ సైట్లకు దూరంగా ఉండాలని, చైల్డ్ ఫోర్న్ గ్రాఫిక్ వీడియోల పట్ల, సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కుష్టు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - వాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెం పిహెచ్‌సిలో స్పర్శ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలను వైద్యాధికారి డాక్టర్ కె.నిశిత, డాక్టర్ పిఆర్ఎల్.దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనుమానిత కేసులు గుర్తించి దాని ద్వారా నిర్ధారన చేసి మందులను ఇవ్వడం ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నివారించొచ్చన్నారు. అనుమానితులు స్థానిక పిహెచ్‌సి లేదా గ్రామ స్థాయిలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లకు వెళ్లి వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ ఆఫీస్ పిఎంఒ కె.వీరలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంపయర్రంలో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు మంగళవారం నాయకులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ వారు మాట్లాడారు. జల్‌జీవన్ మిషనర్ నిధులు రూ.24 లక్షలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్‌ట్యాంకును నిర్మించనున్నామన్నారు. రెండు నెలల్లో పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ట్యాంకు పూర్తయితే గ్రామానికి తాగునీటి కొరత తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, కన్వీనర్ పాటి రాంబాబు, మాజీ సర్పంచ్ దాసరి చినబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, అడబాల వెంకటేశ్వరరావు,దంగేటి వెంకటరత్నం, టిడిపి నాయకులు బాదంపూడి ప్రకాష్ ఉంగరాల రాము, సత్యం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరుస్తా :ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రరం

ప్రతిపక్ష టిడిపి అడ్డంకులను అధిగమించి, వారి కుట్రలను భగ్నం చేసి నిరుపేదల సొంతింటి కల సాకారమయ్యే దిశగా అడుగులు వేస్తున్నట్టు ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. అర్హత కలిగిన మహిళలకు ఈ నెలలోనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. మంగళవారం ఆసరా 4వ విడత నిధుల విడుదల 43, 44, 1, 50 వార్డులకు సంబంధించి మల్లికార్జున్ నగర్ రామాలయం వద్ద, లాలా చెరువు మున్సిపల్ హైస్కూల్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొనిమాట్లాడారు. త్వరలోనే ఇళ్ళ స్థలాలు అందజేస్తామని తెలిపారు.

లాల్ నీల్ ఐక్యతతోనే దళితుల హక్కుల రక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్ర, రాష్ట్ర పాలకులు దేశంలో దళిత బడుగు బలహీన వర్గాల వ్యతిరేక విధానాలు చేస్తున్నారని ఇటువంటి నేపథ్యంలో కమ్యూనిస్టులు, దళిత సంఘాలు ఏకమై పోరాడాలని, అప్పుడే దళితుల హక్కులకు రక్షణ ఉంటుందని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) డైరీని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జివివిబి.రాజు, కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కవి హనుమంతరావు, న్యాయవాదులు శాఖ సురేష్, కె.సోమశేఖర్, ఎస్.లక్ష్మణరావు, ముప్పాళ్ల విశాల్, స్ఫూర్తి, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావులతో కలిసి ఆయన ఆవిష్కరించారు వివిధ రకాల చట్టాలు పరిపాలన విధానాల వివరాలతో ఈ డైరీ ఉందన్నారు. ఇలాంటి ఉపయోగారమైన డైరీ ప్రసరించిన రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన అభినందించారు.

డైరీని ఆవిష్కరిస్తున్నముప్పాళ్ల సుబ్బారావు తదితరులు

మహారాజశ్రీ 3వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
E.P. No. 2/2023 in O.S. No. 273/2021

Between:
అల్లంకి శివప్రసాద్ ..*DHR/Plaintiff*
మరియు
వెలగ జగదీశ్వర వీర వెంకట ప్రసాద్, S/o. సత్తిరాజు, హిందువు, డో.నెం. 45-2-29, ఆంధ్రా నగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
...*JDR/Defendant*

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా సేల్స్ నోటీసులు ఎన్నిసార్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు E.P. Sales ప్రొసీడింగ్స్‌లో **ది. 28-2-2024 మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసి ఉన్నది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడం జరిగినది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
జి.యు.వి.బి.రాజు
రాజమండ్రి DHR తరపు న్యాయవాది
ది.07-02-2024 రాజమండ్రి

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 3/2022 in O.S. No. 36/2021

Between:
పోలవరపు సత్యన్నారాయణ ..*DHR/Plaintiff*
మరియు
సిర్రా జేమ్స్ డేవిడ్, S/o. డేవిడ్‌రాజు, డో.నెం. 101-8-312, లత ప్లాజా, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎదురుగా, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.
...*JDR/Defendant No.2*

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా సేల్స్ నోటీసులు ఎన్నిసార్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు E.P. Sales ప్రొసీడింగ్స్‌లో **ది. 12-2-2024 మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసి ఉన్నది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడం జరిగినది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
తాడిచర్ల శ్రీనివాసరావు
DHR తరపు న్యాయవాది
రాజమండ్రి రాజమండ్రి
ది.07-02-2024 సెల్: 9652011520

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, డోర్ నెం. 4-1X, పురుషోత్తపల్లి, నిడదవోలు మండలం, జుజ్జవరపు రాహుల్, S/o. రవి అను నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **V4829727**, ది. 24-01-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా స్వగ్రామము అయిన పురుషోత్తపల్లి నుండి నిడదవోలు వెళ్ళుచుండగా నిడదవోలులో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. కావున ఎవరికైన దొరికినచో ఈ నెంబరుకు అడ్రసుకు తెలియజేయగలరు.

జుజ్జవరపు రాహుల్
S/o. రవి
సెల్: 9393533244

దస్తావేజులు పోయినవి

తూ॥గో॥ జిల్లా, కొవ్వూరు పట్టణంకు చెందిన శ్రీమతి వర్రి అరుణ జ్యోతి, భర్త: సత్య వెంకట సన్యాసి రావు నాయుడు తెలియ జేసుకొనునది.., నాకు తూ॥గో॥ జిల్లా బొమ్మురులో ఆర్.ఎస్. నంబర్ 101 లో ప్లాట్ నంబర్ 24 లో 210-83 చ॥గ॥ ఇంటి స్థలము కలదు. ఈ ఆస్తికి సంభందించి కడియం సబ్-రిజిస్టర్ కార్యాలయంలో 2590/2001 నంబర్‌తో రిజిస్టర్ కాబడిన లింకు డాక్యుమెంట్ మరియు కొలమురు గ్రామంలో ఆర్.ఎస్.నంబర్ 748/2లో ప్లాట్ నంబర్ 6 తో 318 చ॥గ॥ ఇంటి స్థలముకు చెందిన పిడింగోయ్య సబ్-రిజిస్టర్ కార్యాలయంలో 6210/2004 నంబర్‌తో రిజిస్టర్ చేయబడిన లింకు దస్తావేజులు మొత్తం రెండు లింకు దస్తావేజులు ది.02-02-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా ఇంటి వద్దనుండి నా భర్తతో కలసి బైక్ పై కొవ్వూరు మెయిన్ బజార్‌కు వెళు చుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దరిమిలా చుట్టుప్రక్కల వెతికిననూ కనిపించలేదు. కావున ఈ ఒరిజినల్ లింకు దస్తావేజులు దొరికిన వారు దయచేసి క్రింద తెలియజేసిన అడ్రస్‌కు సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాను.

శ్రీమతి వర్రి అరుణ జ్యోతి,
భర్త: సత్య వెంకట సన్యాసి రావు నాయుడు,
జి.వి.కె.అవెన్యూ అపార్ట్‌మెంట్,
భాష్యం స్కూల్ ఎదురుగా, రైల్వే స్టేషన్ సమీపంలో,
కొవ్వూరు-534350. సెల్: 91333 32383

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 125/2023

బిట్వీన్:
శ్రీమతి చల్లా విజయ -పిటీషనరు
మరియు
శ్రీ చల్లా శ్రీనివాస్ -రెస్పాండెంటు

రెస్పాండెంటు: చల్లా శ్రీనివాస్, తండ్రి: లేటు కృష్ణారావు, C/o. చల్లా జ్యోతి, 55 సం॥రాలు, సెక్యూరిటీ గార్డ్, డోర్ నెం. 61-5-11, పి.యన్.టి. కాలనీ, 23వ వార్డు, రాజమండ్రి, సెల్: 9705669964.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మీపై విడాకులు పిటీషను దాఖలు చేసిన దర్మిలా రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించియున్నప్పటికి మీరు తీసుకొనని కారణముగా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు అమలు నిమిత్తం వాయిదా వేసియున్నారు. **ది. 22-2-2024వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** లగాయితూ మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 22-2-2024
ముద్దన శ్రీనివాసరావు, న్యాయవాది
పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం మండలం
సెల్: 9948337320

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
Present: Smt. P.Ramalakshmi Patnaik
A.A.C.F. No. 48 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
V.Linga Raju and Others
...*Opponents*

Opponent-1: Veduruparthy Linga Raju, S/o. Ramachandra Murthy, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

Opponent-4: Veduruparthy Raja Rajeswari, W/o. Linga Raju, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 10,82,440/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 4 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
Present: Smt. P.Ramalakshmi Patnaik
A.A.C.F. No. 46 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
V.Linga Raju and Others
...*Opponents*

Opponent-1: Veduruparthy Linga Raju, S/o. Ramachandra Murthy, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

Opponent-4: Veduruparthy Raja Rajeswari, W/o. Linga Raju, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 3,65,041/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 4 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
Present: Smt. P.Ramalakshmi Patnaik
A.A.C.F. No. 356 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
G.Lakshmi and Others
...*Opponents*

Opponent-1: Garapati Lakshmi, W/o. V.Kishore Kumar, D.No. 2-498, Road No.2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

Opponent-4: Vattikuti Krishna Kishore, S/o. V.Satyanarayana, Business, R/o. D.no. 2-498, Road No. 2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

Opponent-6: Vattikuti Satyanarayana, S/o. Sri Rama Murthy, Property Holder, R/o. D.No. 2-498, Road No.2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 14,09,205/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1, 4 మరియు 6 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P. No. 69/2023

Between:
Pemmadi Ramaraju ...*Petitioner*
AND
Shankar Sahoo and Others
...*Respondents*

Notice to Respondent:
R-1: Shankar Sahoo, S/o. Antaka Sahoo, Hindu, age 27 years, D.No. 21, 3rd Jatti, Capstar One barji, Fishing Harbor, Vakalapudi Village, Kakinada Rural Mandal, E.G.Dt., PIN: 533005. (Rider of Hero Glamour Motor Cycle bearing Regd. No. AP 05 EQ 0615).

R-2: Karri Kumari, W/o. Chinna Appalanaidu, D.no. 92-3, BC Peta, Rowthulapudi Village, Routhulapudi Mandal, E.G.Dt., Pin: 533446 (Owner of Hero Glamour Motor Cycle bearing Regd. No. AP 05 EQ 0615).

In the above M.V.O.P. No. 69/2023 the 1st and 2nd Respondents hearing date stand posted **to 23-02-2024 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.
Hearing date: 23-02-2024
N.RAJASEKHAR
Amalapuram Advocate, Amalapuram
Dt. 03-02-2024 Cell: 9849193665

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P. No. 91/2023

Between:
Muramalla Sitamma and Others
(Petitioners 3, 4 are being minors represented by their mother and natural guardian Muramalla Vijaya P1)
...*Petitioners*
AND
Gorrella Sathyanarayana and Others
...*Respondents*

Notice to Respondent:
R-1: Gorrela Sathyanarayana, S/o. Veeraju, Hindu, age 58 years, Door No. 4-28, Nagavamsam Peta, Someswaram, Rayavaram Mandal, E.G.Dt., Pin: 533261. (Driver of Lorry bearing Regd. No. AP 05 V 3879)

R-2: Laleti Satyavathi, C/o. Sai Kumar, Hindu, age 40 years, Door No. 5-81/1, Kapula Street, Someswaram Village, Rayavaram Mandal, E.G.Dt., Pin: 533261. (Owner of Lorry bearing Regd. No. AP 05 V 3879)

In the above M.V.O.P. No. 91/2023 the 1st and 2nd Respondents hearing date stand posted **to 22-02-2024 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.
Hearing date: 22-02-2024
N.RAJASEKHAR
Amalapuram Advocate, Amalapuram
Dt. 03-02-2024 Cell: 9849193665

దావా ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం
I.A. 60/2023 in O.S. No. 39/2023

బిట్వీన్:
జోకా మణికంఠ -వాది
అండ్
భీమవరపు బాబ్జీ -ప్రతివాది

ప్రతివాది అడ్రసు:
భీమవరపు బాబ్జీ, S/o. చంటిబాబు, వయస్సు 31 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.

పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు బాబ్జీ, S/o. చంటిబాబు అనే మీకు కోర్టు వారు ఎన్నిమార్లు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా I.A. 60/2023 in O.S. No. 39/2023 పెద్దాపురం కోర్టులో ది. 20-02-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటిషన్లు మీకు పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.
వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటిషనర్ తరపున అడ్వకేట్
సామర్లకోట, సెల్: 8555051549

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 18/2022 in O.S. 7/1998

గుత్తుర్తి మంగతాయారు & ఇతరులు
...*DHRs/ Plaintiffs*
AND
గుబ్బల నేరెళ్ళు మరియు ఇతరులు
...*JDRs/ Defendants*

To:
JDR-10: బవిరిశెట్టి గంగాధరరావు, S/o. సత్యన్నారాయణ, 42 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 13-1-65, గొల్లవీధి, పిఠాపురం, కాకినాడ జిల్లా.

JDR-11: గుబ్బల మహలక్ష్మి, W/o. గంగాధరరావు, 40 సం॥లు, గృహిణి, డో.నెం. 13-2-140, మాధవస్వామి చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.

పై నెంబరు E.P లో 10వ మరియు 11వ JDR లు అయిన బవిరిశెట్టి గంగాధరరావు మరియు గుబ్బల మహలక్ష్మి అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.P. 18/2022 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీక తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 14-02-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకొనవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము.
//By Order of the Hon'ble Senior Civil Judge's Court, Pithapuram//
G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 7013642337